

## అందరిలో బి ఫామ్ టెన్షన్?

- నామినేషన్ వేసిన అభ్యర్థులలో ఉత్కంఠ
- సమయం తక్కువ ఉండడంతో ప్రచారానికి శ్రీకారం
- కొలిక్కిరాని కాంగ్రెస్ సిపిఐ పొత్తు
- ఈ రెండు పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్


W W W.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు

# మహా పత్రిక







ఖమ్మం

31-1-2026

భద్రాద్రి కొత్తగూడెం




# ముగిసిన నామినేషన్ల ఘట్టం

- బీఫామ్ కోసం ఎదురుచూపులు
- ఆశావాహులతో పోటెత్తిన కార్పొరేషన్ కార్యాలయం

భద్రాద్రి బ్యూరో, మహా:

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల పర్వంలో భాగంగా నామినేషన్ల ఘట్టం శుక్రవారంతో ముగిసింది. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు చివరి రోజు సాయంత్రం ఐదు గంటలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియకు తెరపడింది. గత మూడు రోజులుగా వివిధ పార్టీల అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ సిపిఐ మధ్య పొత్తులు కొలిక్కి రాకపోవడంతో ఆయా పార్టీలకు చెందిన ఆశావాహులు స్వతంత్ర అభ్యర్థులుగానే నామినేషన్లు దాఖలు చేసినట్టు ప్రచారం జరిగింది.





03

### సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న
## ఎస్పీ రోహిత్ రాజు

సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం సమ్మక్క–సారలమ్మ గద్దెలను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించి దర్శించుకున్నారు. గద్దెల దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించారు.



02

## హెల్మెట్ ధారణ ప్రాణ రక్షణ

- సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్

“తల మీదే -- రక్షణ మీదే” అనే సత్యాన్ని ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు గుర్తించి, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాన్ని కాపాడుకోవాలని సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కోరారు.



04

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగటానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్లో సోహన్ అకాడమీ, విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన “మీట్ ద కలెక్టర్” కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా వారి చుట్టూ ఉండే అనేక రకాల సమస్యలకు సాంకేతికత ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని ఆ పరిష్కారాలు ఆచరణ యోగ్యంగా ఉండి ఎవరైనా స్వల్ప పెట్టుబడితో తయారు చేసుకునే విధంగా ఉండాలని సూచించారు.



04

## సిట్ నోటీసులపై బీఆర్ఎస్ నిరసన ర్యాలీ

కేసీఆర్, కేటీఆర్ తో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులకు కు సిట్ నోటీసులు ఇవ్వటాన్ని బీఆర్ఎస్ నాయకులు నిరసనగా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మండలం పరిధి ఏడుల్లా బయ్యారం క్రాస్ రోడ్ లో పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు



## జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**నేలకొండపల్లి, మహా:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో మార్చి 6,7 తేదీలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు బ్రోచర్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క ఆవిష్కరించారు. శుక్రవారం సమ్మక్క –సారక్క ల జాతర వద్ద ఆవిష్కరించారు. ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆప్ లైట్ ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ అర్కిటెక్చర్ అనే అంశం పై మార్చి 6,7 తేది లలో జాతీయ స్థాయి లో సదస్సు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు... ప్రస్తుత పరిస్థితులలో మంచి అంశం పై సదస్సు నిర్వహించటం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పరిశోధనల పై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా జాతర లో "సేవలు అందించేందుకు వచ్చిన ఎన్ఎస్ఎస్ విభాగం వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు.

## డాక్టర్ ప్రభు దయాల్ సేవలు భేష్

### కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** డాక్టర్ ప్రభు దయాల్ గత ఆగస్టు వరకు కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారిగా నోడల్ అధికారిగా సమర్థవంతంగా అత్యంత నిజాయితీగా విధులను నిర్వర్తించి రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిన క్రమంలో ఆయన సేవలను రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగిత రాణా



ప్రత్యేక లేఖ ద్వారా ప్రశంసించారు. అట్టి లేఖ ప్రతిని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ చేతుల మీదుగా డాక్టర్ ప్రభు దయాల్ అందుకున్నారు. దయల్ ప్రాథమిక విద్య పటిష్టతకై దయాల్ చేసిన అనేక సూచనలను ప్రభుత్వం గమనించడం గొప్ప విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. అందరూ దయాల్ అంకిత భావాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యా శాఖకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించడం జిల్లాకు గర్వకారణమన్నారు. దయాల్ నిస్వార్థ అంకితభావ సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకుంటూ విద్యారంగాభివృద్ధికై ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలంటూ కలెక్టర్ పిలుపునిచ్చారు.

## కెసిఆర్‌కు సీట్ నోటీస్ ఇచ్చినందుకు రాస్తారోకో

**చర్ల మహా:** బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు గారి ఆధ్వర్యంలో మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేసీఆర్ సీట్ తప్పుడు కేసు పై నోటీసు ఇచ్చినందుకు చర్ల అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి జ్ఞానం



కల్పించాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారికి వినతిపత్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు అపర భగీరథుడు రైతుల ఆత్మబంధువు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోని మొదటి స్థానం నిలిపిన కెసిఆర్ పై తప్పుడు కేసులో చిట్ నోటీస్ ఇవ్వటం కార్యకర్తల్లోను ప్రజలోఉద్రోకాన్ని పెంచింది ప్రభుత్వం 6గ్యారంటీలు 420 హామీలను అమలు చేయకుండా ప్రజలు వ్యతిరేక పరిపాలన చేస్తూ మంత్రుల అవినీతి కుంభకోణాలను బిఆర్ఎస్ నాయకులు ప్రజల మందు పెట్టి నందుకు బొగ్గు గనులు అవినీతి కేటీఆర్ గారు హరీష్ రావు గారు ప్రజల ముందుకి తీసుకొచ్చినందుకు దానిని పక్క ద్రోవ పట్టించేందుకు ప్రజలు దానిపై చర్చించకుండా ఉండేందుకు పనికిరాని ఫోన్ ట్రాఫిక్ కేసును బయటకి తీసుకొచ్చి కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు ముఖ్య నాయకుల పై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు.

# తల మీదే.. రక్షణ మీదే

- హెల్మెట్ ధారణ - ప్రాణ రక్షణ
- సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్



**భద్రాచలం మహా:** "తల మీదే -- రక్షణ మీదే" అనే సత్యాన్ని ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు గుర్తించి, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాన్ని కాపాడుకోవాలని సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కోరారు. శుక్రవారం నాడు భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది కార్యాలయంకు వచ్చిన వారి హెల్మెట్లకు నన్ను ధరించి నిన్ను రక్షిస్తా అనే నినాదం గల రేడియం స్టిక్కర్లను అంటించి, హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు నాణ్యమైన హెల్మెట్‌ను తలకు సరిగ్గా ధరించి, మెడ వద్ద బెల్ట్ క్లిప్‌ను సరైన విధంగా పెట్టుకొని ప్రయాణం చేయాలని సూచించారు. హెల్మెట్‌ను సక్రమంగా ధరిస్తే, రోడ్డు ప్రమాదం జరిగిన సందర్భంలో కూడా తలకు తీవ్రమైన గాయాలు తగలకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు. మనము జీవించి ఉంటేనే మన కుటుంబానికి మనం రక్షణగా నిలబడగలమని, అందువల్ల హెల్మెట్ ధారణను ఒక అలవాటుగా మార్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని తెలిపారు. అలాగే మన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా హెల్మెట్ ప్రాధాన్యతను వివరించి, వారిని ఈ అలవాటుకు ప్రోత్సహించాలని కోరారు. "తల మీదే -- రక్షణ మీదే ; హెల్మెట్ ధారణ -- ప్రాణ రక్షణ" అనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ ఎప్పటికీ మర్చిపోవద్దని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అదేవిధంగా సెల్‌ఫోన్ ఉపయోగించి డ్రైవింగ్ చేయడం, మద్యం మత్తులో, నిద్ర మత్తులో, అతి వేగంతో వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టి తమతో పాటు ఇతర రోడ్డు వినియోగదారుల విలువైన ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి. రాజశేఖరరెడ్డి, ఏ ఎమ్ వి ఐ, కానిస్టేబుల్ ఎన్. శివయ్య, సిబ్బంది భీముడుతో పాటు కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాతంగా పారదర్శక వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పూర్తి బాధ్యతతో తమ విధులను నిర్వర్తించాలని మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య సూచించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఏఈఓలు, తహసీల్దార్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్ టీములు (వివీటీ)లతో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా కఠిన నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం, బహుమతులు తదితర ప్రలోభకర అంశాల పంపిణీని అడ్డుకునేందుకు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు ప్రచార సామగ్రి ర్యాలీలు సభలు పత్రికా ప్రకటనలు సోషల్ మీడియా ప్రచారం వంటి అన్ని అంశాలపై సమగ్ర అవగాహనతో పర్యవేక్షణ జరగాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి అభ్యర్థి ఖర్చును ఖచ్చితంగా నమోదు చేసి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఖర్చుల ఖాతాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అన్ని బృందాలు ప్రతిరోజూ నిర్వహించిన తనిఖీలు, స్వాధీనాలు, నమోదైన కేసులు తదితర వివరాలతో కూడిన రోజువారీ నివేదికలను తప్పనిసరిగా సమర్పించాలని చేపట్టిన ప్రతి చర్యను ఖచ్చితంగా నమోదు చేసి స్వాధీనాల వివరాలను అధికారిక రికార్డుల్లో పొందుపరచాలని ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి చిన్న నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎన్నికల నిర్వహణకు నియమిత వివిధ బృందాల సభ్యులు పాల్గొన్నారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీసు అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అభ్యర్థులు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. గుంపులు గుంపులుగా రావడం నినాదాలు చేయడం ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడతామని తెలియజేశారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ మెటల్ డిటెక్టర్లు బారికేడ్లు ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో శాంతియుత స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.







## ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**కారేపల్లి, మహా:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ కార్పొరేషన్ డీఈఈ సాయిరామ్ రెడ్డి సూచించారు. కారేపల్లి మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పోస్ట్ ఫ్యాక్టో వెరిఫికేషన్ ను సాయిరామ్ రెడ్డి అధ్వర్యం లో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిరాం రెడ్డి మాట్లాడుతూ.. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ప్రభుత్వం ఈ పథకాన్ని పటిష్టంగా కొనసాగిస్తుందని తెలిపారు. లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులు చేపట్టాలని నిబంధనల మేరకు స్టేజీల వారీగా నిధులు లబ్ధిదారుల ఖాతాలోనే జమవుతున్నాయనీ చెప్పారు. ప్రభుత్వం పేదలకు కల్పించిన అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి హౌసింగ్ ఏఈ నాగేంద్ర బాబు, స్వప్న, పాల్గొన్నారు.



## సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం సమ్మక్క-సారలమ్మ గద్దెలను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించి దర్శించుకున్నారు. గద్దెల దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు సిబ్బందికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి వెంకన్నబాబు, సిఐలు సత్యనారాయణ, సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# 9వ వార్డులో నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి కట్ల సంతోష్

**వైరా, మహా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా యువజన కాంగ్రెస్ నాయకులు కట్ల సంతోష్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ నాయకులతో కలిసి ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర శ్రీధర్, చెరుకూరి కిరణ్, మునగాల. పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మేదరమెట్ల పూర్ణచంద్రరావు, మందడపు వాసు, కొక్కిరేణి లింగయ్య, గుర్రం పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.







## చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం

**నేలకొండపల్లి, మహా:** చదువు తో పాటు క్రీడలు చాలా అవసరమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని బోదులబండ లో ముఖ్యమంత్రి కప్-2026 మండల స్థాయి క్రీడలను శుక్రవారం ప్రారంభించారు. క్రీడాకారులతో పాటు ఆటలు ఆడి ఉత్సాహరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు క్రీడలలో సత్తా చాటాని సూచించారు. నేలకొండపల్లి గురుకుల విద్యార్థిని రూప జాతీయ స్థాయి .బాక్సింగ్ కు ఎంపిక కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాలలో దాగి ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేందుకు పోటీలు దోహదపడతాయని అన్నారు. ప్రపంచ స్థాయిలో క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నట్లు తెలిపారు. బాలుర, బాలికలకు పోటీలలో సత్తా చాటి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కప్ ను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సర్పంచ్లు, వివిధ పార్టీల నాయకులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఏసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండల జర్నలిస్టులు



**తల్లాడ, మహా:** వైరా సబ్ డివిజన్ నూతన ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన సాదుల సారంగపాణి నీ శుక్రవారం వైరా పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండల జర్నలిస్టులు.ఈ సందర్భంగా ఏసీపీని తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ,ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు,గౌరవ అధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్,షేక్ ముస్తఫా,అప్పిరెడ్డి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల జర్నలిస్టులు వెంకట చలపతి గౌడ్,తోట పగిడిపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ జర్నలిస్టు, నవీన్,రుద్రాక్ష నరసింహచారి,షేక్ మెహరాజ్, పున్నం శ్రీనివాసరావు,గొల్లమందల నాగబాబు,ధూపాటి నరేష్ రాజు, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ స్కూల్ ఆవరణలో అగ్ని ప్రమాదం



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారపాక ఐటీసీ పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం పారిశ్రామిక ప్రాంతంలో తీవ్ర కలకలం రేపింది. విద్యార్థులను తీసుకువచ్చిన ఒక టాటా ఏసీ వాహనం పాఠశాల ప్రాంగణంలోనే పూర్తిగా దహనమైంది.ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి అపాయం కలగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నప్పటికీ, ఐటీసీ యాజమాన్యం, సెక్యూరిటీ విభాగం తీరుపై అనేక అనుమానాలు, ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తృటిలో తప్పిన పెను ప్రమాదం.. పాఠశాలకు విద్యార్థులు చేరుకుంటున్న వేళ కళాభారతి భవనం సమీపంలో విద్యార్థులను దింపిన కొద్దిసేపటికే టాటా ఏసీ వాహనం నుండి పొగలు రావడం మొదలైంది. చూస్తుండగానే మంటలు పెద్దవిగా మారి వాహనాన్ని చుట్టుముట్టాయి. ప్రమాద సమయంలో వాహనంలో విద్యార్థులు ఎవరూ లేకపోవడం పెను ప్రమాదాన్ని తప్పించింది. ఒకవేళ పిల్లలు లోపల ఉన్న సమయంలో ఈ మంటలు వ్యాపించి ఉంటే పరిస్థితి ఏమిటన్నది తలచుకుంటేనే తల్లిదండ్రులు వణికిపోతున్నారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగటానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్లో సోహన్ అకాడమీ, విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన “మీట్ ద కలెక్టర్” కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా వారి చుట్టూ ఉండే అనేక రకాల సమస్యలకు సాంకేతికత ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని ఆ పరిష్కారాలు ఆచరణ యోగ్యంగా ఉండి ఎవరైనా స్వల్ప పెట్టుబడితో తయారు చేసుకునే విధంగా ఉండాలని సూచించారు. ఇలా తయారు చేసే క్రమంలోనే శాస్త్రవేత్తలు ఆవిర్భవిస్తారని వారే దేశ ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపగలుగుతారని పిల్లలకు ఉద్బోధించారు. పిల్లలు తయారు చేసిన వివిధ రకాల రోబోటిక్ ఎగ్జిబిట్లను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. రైతులు పంటలు పండించడానికి ఎదుర్కొనే సమస్యలు, ఇళ్లలో కోతుల సమస్యలు, దొంగల నుండి ఇంటిని రక్షించుకోవడానికే అవసరమైన వ్యవస్థలు, ఇటువంటి నిత్య జీవిత సమస్యలకు ఆచరణ యోగ్యమైన పరిష్కారాలు కనుగొనాలని పిల్లలకు తెలిపారు. సోహన్ అకాడమీ వారు జిల్లాలోని గుర్తించిన 13 పీఎం శ్రీ పాఠశాలల్లో వర్క్ షాప్ లు నిర్వహించి పిల్లలకు రోబోటిక్స్ పై అవగాహన కల్పించడం నిజంగా అభినందనీయమని అన్నారు. సోహన్ అకాడమీ డైరెక్టర్ సహదేవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు 32 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశామని కానీ భద్రాద్రి జిల్లాలో లభించిన ఆదరణ ఏ జిల్లాలోనూ లభించలేదని దీనికి కారణమైన కలెక్టర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి మాట్లాడుతూ



అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకంలో భాగంగా పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన పరికరాలను ఎలా వినియోగించాలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు కూడా అవగాహన కల్పించిన సోహన్ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరచిన పాఠశాలలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజ శేఖర్, సమ్మేళిత విద్యా కోఆర్డినేటర్ ఎస్కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, సోహన్ అకాడమీ ఫౌండర్ డైరెక్టర్ సహదేవ్, పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిట్ నోటీసులపై బీఆర్ఎస్ నిరసన ర్యాలీ



**పినపాక ,మహా:** కేసీఆర్, కేటీఆర్ తో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులకు కు సిట్ నోటీసులు ఇవ్వటాన్ని బీఆర్ఎస్ నాయకులు నిరసనగా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మండలం పరిధి ఏడుల్లా బయ్యారం క్రాస్ రోడ్ లో పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను చేసేది విచారణ కాదన ఇది ప్రతీకారమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కక్షసాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను దాచిపెట్టేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ తరహా విచారణలు చేపడుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. విచారణల పేరుతో మాజీ ముఖ్యమంత్రి, నాయకులకు నోటీసులు ఇవ్వడం కక్షసాధింపు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ఇది న్యాయ ప్రక్రియ కాదని, ప్రతీకార చర్యలేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం పదిలమని, నోటీసులు, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపివేయలేరని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని అవమానించే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఈ రాజకీయ దురుద్దేశపూరిత చర్యలను భారత రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా అన్యాయ పాలనకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. తెలంగాణ చరిత్రను విచారణలతో కాదు, ప్రజల తీర్పుతోనే ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తిబాబు, సీనియర్ నాయకులు భవాని శంకర్, దాట్ల వాసు బాబు, గుమ్మడి గాంధీ, రవి శేఖర్ వర్మ, చింతపండు సత్యం, చెన్నకేశవులు, జహంగీర్ పాల్గొన్నారు.

# అందరిలో బి ఫామ్ టెన్షన్?

- నామినేషన్ వేసిన అభ్యర్థులలో ఉత్కంఠ
- సమయం తక్కువ ఉండడంతో ప్రచారానికి శ్రీకారం
- కొలిక్కిరాని కాంగ్రెస్ సిపిఐ పొత్తు
- ఈ రెండు పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్

**భద్రాద్రి బ్యూరో, మహా:** కొత్తగూడెం కార్పొరేషన్ ఇల్లందు అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మొదలైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. ఇక బి బీఫామ్ ఎవరికి దక్కనున్నదో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమరానికి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ సిపిఐ బిజెపి సిద్ధమై ఆ పార్టీలకు చెందిన కొందరు నాయకులు కార్యకర్తలు పోటాపోటీగా నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ సిపిఐ పొత్తు ఉంటుందని గత రెండు రోజుల నుండి చర్చలు జరుగుతున్నప్పటికీ కొలిక్కి రాలేదు. దీంతో ఎవరికి వారు పోటీలో దిగనున్నట్లుగా ఒక దిక్కు ప్రచారం జరుగుతుంది. ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కుదరని పక్షంలో కొత్తగూడెం కార్పొరేషన్ లో త్రిముఖ పోటీ నెలకొంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. లోపాయి కారంగా కాంగ్రెస్ సీపీఐ పొత్తు కుదిరినట్లుగా ఉందని కానీ ఇప్పుడే బయటపడడం లేదని ఆయా పార్టీలో చెందిన కొందరు కార్యకర్తలు మాట్లాడుకోవడం గమనార్హం. ఇకపోతే కొన్ని డివిజన్లో ఒక్కొక్క పార్టీ నుంచి ఇద్దరు ముగ్గురు నామినేషన్లు వేసినట్లుగా చర్చ నడుస్తుంది. ఎన్నికలకు ఎక్కువ సమయం లేకపోవడంతో నామి నేషన్లు వేసిన వారంతా ప్రచార రంగంలోకి దూకారు. చాలా మంది ఇప్పటికే ఇంటింటికీ తిరుగుతున్నారు. మాట ఇవ్వాలంటూ సెంటిమెంట్ను ప్రయో గిస్తూ కొందరు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. టికెట్ తమకే వస్తుందని ఒక వేళ రానిపక్షంలోనూ బరిలో ఉంటా మంటూ మరి కొందరు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. చాలా మంది ఆయా పార్టీల టికెట్ తమకే వస్తుందన్న ధీమాతో తమ పని తాము చేసుకుంటూ పోతున్నారు. దీంతో





కొన్నిచోట్ల డివిజన్లో వార్డుల్లో ఒకే పార్టీకి చెందిన రెండు మూడు గ్రూపులు వేరువేరు అభ్యర్థుల పేర్లతో ఓట్లు అడుగుతుండడంతో ఓటర్లు అయోమయానికి లోనవుతున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన కొందరు డివిజన్లో పోటా పోటీగా నామినేషన్లు వేశారు. పార్టీ టికెట్టు దక్కకపోతే రెబల్గానైనా బరిలో ఉంటామంటున్నారు. దీంతో పార్టీ టికెట్టు దక్కనివారితో నామినేషన్ ఉపసంహరింపజేయడం ముఖ్య నేతలకు ఇబ్బందికరంగా మారనుంది. బీఆర్ఎస్, బీజేపీలలోనూ పలు వార్డుల టికెట్ల కోసం పోటీ ఉంది. ఒక రిని పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మిగతా వారితో నామినేషన్లను ఉపసంహరింపజేయడం ఆయా పార్టీల నేతలకు సవాల్గా మారనుంది. ఈసారి ఎన్నికల సమరం కొత్తగూడెం ఇల్లందు అశ్వరావుపేటలో రసవత్తరంగా ఉంటుందని కొందరు రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.




## బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పోలూరు రాము



**వైరా జనవరి, 30,( మహా ):** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ రెబల్ కౌన్సిలర్ అభ్యర్థిగా తొమ్మిదో వార్డులో పోలూరు రాము శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో తాను క్రియాశీలకంగా పని చేస్తున్నానని తెలిపారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేశానని వెల్లడించారు. ప్రస్తుతం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. స్థానికుడైన నన్ను ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం, ప్రసాద్ పాశం, రవికృష్ణ, వినోద్ రంజిత్ నరసింహ లీల సుందరయ్య నగర్ బతుకమ్మ మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా..



**తల్లాడ, మహా:** తల్లాడ మండలంలోనే గ్రామాన్ని అభివృద్ధే లక్ష్యంగా తీర్చిదిద్దుతానని పాత పినపాక గ్రామ సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ ఆధ్వర్యంలో గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకొచ్చి సుందరంగా తీర్చిదిద్దానని పేర్కొన్నారు. గ్రామం చుట్టుపక్కల పరిధిలోని రోడ్లను పూర్తి చేయటం జరిగిందని, గ్రామంలో ఏ సమస్య ఉన్న వాటి పరిష్కారం కోసం నిరంతరం పాటు పడతానని వెల్లడించారు. గ్రామ ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని వమ్ము చేయకుండా గ్రామంలో తన మార్కు పాలన చూపిస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.

## ప్రారంభమైనక్రీడా పోటీలు

**కారేపల్లి, మహా :** కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ 2026 క్రీడా పోటీలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. ౦ండు రోజులపాటు కొనసాగనున్న కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్, యోగ, అథ్లెటిక్స్ ఆటల పోటీలను ఎంఈవో జయరాజు, తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్సై బైరు గోపిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు యూనిఫామ్, క్రీడా సామాగ్రిని అందజేశారు. క్రీడలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా ప్రతిభకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని సూచించారు .క్రీడలతో క్రమశిక్షణ, సహనం, జట్టు భావన పెంపొందుతాయన్నారు. క్లస్టర్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన తర్వాత మండల జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి హైస్కూల్ హెచఎం శ్యామ్, కేజీబీవీ ప్రత్యేక అధికారి జి.ఝాన్సీ సౌజన్య, వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్.కఅష్ణయ్య, సరస్వతి, మౌస, బాబు, అనంత్, అనూష, సీతారాం, రామారావు పాల్గొన్నారు.



# ముగిసిన నామినేషన్ల ఘట్టం

**భద్రాద్రి బ్యూరో, మహా:** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల పర్వంలో భాగంగా నామినేషన్ల ఘట్టం శుక్రవారంతో ముగిసింది. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు చివరి రోజు సాయంత్రం ఐదు గంటలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియకు తెరపడింది. గత మూడు రోజులుగా వివిధ పార్టీల అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ సిపిఐ మధ్య పొత్తులు కొలిక్కి రాకపోవడంతో ఆయా పార్టీలకు చెందిన ఆశావాహులు స్వతంత్ర అభ్యర్థులుగానే నామినేషన్లు దాఖలు చేసినట్టు ప్రచారం జరిగింది. దీంతో ఆశావాహులతో పాటు పార్టీ బీఫామ్ కోసం ఆశించిన అభ్యర్థులు సైతం ఆయా డివిజన్లలో పోటీలు పడుతున్నారు. బీఆర్ఎస్, బిజెపి ఇతర జాతీయ పార్టీల నుండి సైతం పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఉదయం నుండి కార్పొరేషన్ కార్యాలయం పోటీ దారులతో కిక్కిరిసిపోయింది. పోలీసులు కార్యాలయంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన ద్వారం వద్ద నామినేషన్ వేస్తున్న అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే



కార్యాలయంలోకి అనుమతించారు. నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పరిశీలించారు. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేస్తున్న తీరు, అధికారులు స్వీకరిస్తున్న పద్ధతులు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఘనంగా చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

**బూర్గంపహాడ్ మహా:** మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డొంకన చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను సారపాకలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా క్లబ్బు ప్రధాన కార్యదర్శి ఆకుల రఘు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ దామెర ఆదినారాయణలు మాట్లాడుతూ సారపాక పట్టణానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు డొంకన చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తమ క్లబ్బు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు సామాజిక సేవా దృక్పథంతో ప్రజలతో మరియు ప్రజా ప్రతినిధులతో అధికారులతో మమేకమవుతూ ముందుకు సాగుతున్న డొంకన చంద్రశేఖర్ నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు వారి యొక్క సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఎంతోమందికి తన వంతుగా తోడ్పాటు అందిస్తూ ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి వారిలో ఒకడిగా ఉంటూ తన జీవన విధానాన్ని కొనసాగించడం ఎందరో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు జర్నలిజంలో రాణిస్తూనే సమాజా మార్పులో తన వంతు పాత్ర పోషిస్తున్నాడని కొనియాడారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు ఈ సందర్భంగా డొంకన చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ చేసి చిరు సన్మానం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎస్ గోపి, కృష్ణ, మచ్చ సురేష్, దాసరి ప్రసన్న , బయ్యాని మురళి, సందీప్, అనిల్, వెంకట్, భరత్, కిట్టు , బత్తుల రఘు వర్మ తదితరులు పాల్గొన్నారు





## సిపిఐ జిల్లా కార్యదర్శి నామినేషన్ దాఖలు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. శుక్రవారం నామినేషన్ ప్రక్రియ చివరి రోజు కావడంతో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా కార్పొరేషన్ పరిధిలోని రెండు డివిజన్లో పోటీ చేయడం కోసం నామినేషన్ వేశారు. ఆయన రెండు డివిజన్ల నుంచి పోటీ చేయనున్నట్టు తెలుస్తుంది. దీనికి సంబంధించి నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారులకు అందజేశారు.



## పోస్టల్ ఉద్యోగికి తీవ్ర గాయాలు

**కారేపల్లి, మహా :** కారేపల్లి క్రాస్ రోడ్ బస్టాండ్ సెంటర్లో లారీ–స్కూటీ ఢీకొని పోస్టల్ ఉద్యోగికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలం జోగుగూడెం తపాలా శాఖ బ్రాంచ్ కార్యాలయంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్(బిపిఎం)గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ తన స్కూటీపై కారేపల్లి వైపు నుండి జోగుగూడెం వెళుతున్నాడు. ఈ క్రమంలో కారేపల్లి క్రాస్ రోడ్ బస్టాండ్ సెంటర్లో జోగుగూడెం వైపు మూలమలుపు తిరుగుతుండగా ఖమ్మం నుండి వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పోస్టల్ ఉద్యోగి ప్రవీణ్ తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న కారేపల్లి ఎస్సై బైరు గోపి బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన ప్రవీణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లాకు చెందినవాడిగా తోటి ఉద్యోగులు పేర్కొన్నారు.



## అన్నారుగూడెంలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం నిర్వహణ



**తల్లాడ మహా:** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో డాక్టర్ గోపి అధ్యక్షతన కుష్టు వ్యాధిగ్రస్తుల నిర్ధారణ కార్యక్రమం శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ పాల్గొని వారు మాట్లాడుతూ గ్రామంలో ఎప్పటికప్పుడు వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామంలో ప్రతి వార్డు తిరిగి కల్లె నమనాలు సేకరించి కుష్టు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, వ్యాధిగ్రస్తులు గుర్తించబడితే వారికి తగు ప్రిస్క్రిప్షన్ సజెస్ట్ చేసి మెడిసిన్ అందించి సంపూర్ణంగా ఆరోగ్యం అందించేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా వారు పల్లె దవాఖాన డాక్టర్ గోపి మరియు వారి సిబ్బందికి సూచించారు. ముందుగా స్పర్శ లెప్రసీ ప్రతిజ్ఞ చేశారు. పాఠశాలలో కూడా అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,ఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,నాయకులు మారెళ్ళ దేవేందర్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## దొంగల హల్చల్

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీలో గత కొద్ది రోజులుగా దొంగలు హల్ చల్ చేస్తున్నారు. కిరాణా షాపులు, ఎవరు లేని ఇళ్ళను ఎంపిక చేసుకొని అర్ధరాత్రి ఇంటి తలుపులు పగులగొట్టి, కిటిక ఊచలు వంచి ఇండ్లలోకి చొరబడుతున్నారు. గురువారం రాత్రి బాలు కిరాణం, గుగులోత్ అరుణ ఇంటిలో చోరి జరిగి విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారు. దీనికి సంబంధించి పోలీసులకు పిర్యాదుచేయనున్నట్లు బాధితులు తెలిపారు.



FOLLOW: @ANNTELUGU
31-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# స్మార్ట్ కిడ్జ్‌లో అంబరాన్నంటిన క్రీడా సంబురం

- స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి
- పోటాపోటీగా విద్యార్థుల ఆటల పోటీలు
- క్రీడా స్ఫూర్తిని చాటిచెప్పిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు








**ఖమ్మం,మహా:** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం క్రీడా సంబురాలు అంబరాన్నంటాయి. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను వెలికితీసాయి. తొలుత ముఖ్య అతిథి జిల్లా క్రీడాబివృద్ధి అధికారి (డీూూ) తుంబూరు సునీల్ రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించి రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి ఎగరవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎస్ డి ఓ సునీల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించడానికి పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ పట్ల అభినందనలు తెలిపారు. గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పతకాలు సాధించడం హర్షనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇకముందు ఉన్నత స్థాయి క్రీడా వేడుకలలో నైపుణ్యాలను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా వార్షిక స్పోర్ట్స్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు దాదాపు 270 మంది వివిధ పోటీలలో తమ సత్తా చూపుతున్నారని పేర్కొన్నారు. చదువుతోపాటు అన్ని రంగాలలో తమ పాఠశాల విద్యార్థులను ఉన్నతంగా రాణించేలా తీర్చిదిద్దుతున్నామని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడలలో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు పోటాపోటీగా పాల్గొన్నారు. విద్యార్థులకు కబడ్డీ , కో కో, రన్నింగ్, లాంగ్ జంప్, హోర్డిల్స్, మ్యూజికల్ చైర్, ఆబ్స్టాకిల్ రేస్, బ్యాగ్ ప్యాకింగ్ రేస్, మ్యాథ్ రేస్, బాల్ అండ్ క్యాప్ రేస్, సాక్ రేస్, జిగ్ జాగ్ రేస్ , బాల్ కలెక్షన్ రేస్, ఫ్లెమింగో రేస్, లెమన్ అండ్ స్పూన్ రేస్, చికెన్ రేస్, క్యాచ్ ది కోన్, కలెక్టింగ్ ద క్యాప్స్ రేస్, హెడ్ అండ్ హ్యాండ్ బ్యాలెన్సింగ్ , స్కిప్పింగ్, క్యాప్ ద కోన్ రేస్ తదితర క్రీడా పోటీలలో విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. స్పోర్ట్స్ మీట్ శనివారం సాయంత్రం వరకు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహిస్తామని పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చదువుకోవాలన్న తపన నీలో ఉంటే.. కాలం ఎప్పుడూ తోడుగా ఉంటుందని నిరూపించిన డాక్టర్ కావ్య మధు

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల సారపాక మేజర్ గ్రామపంచాయతీలోని సారపాక కు చెందిన ఆర్టీసీ కండక్టర్ నారపోగు శ్రీనివాసులు మరియు రాణి దంపతుల కుమార్తె కావ్య విద్యా ప్రయాణం నిజంగా అందరిని ఆశ్చర్య పరిచే విధంగా ఉంది. చదువుకోవాలని తపన ఉండాలే కానీ ఆస్తి అంతస్తులు కులం మతం పెళ్లి పిల్లలు బాంధవ్యాలు ఇలాంటివేవి అడ్డురావని నిరూపించిన కావ్య మధు, విద్యా ప్రయాణం ఎంతో మెచ్చుకోదగ్గదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గాంధీనగర్ గ్రామానికి చెందిన అధూరి మధును 2014 లో వివాహం చేసుకొని ఇద్దరు పిల్లలకి తల్లి అయినా.. తనకి చదువు పట్ల ఉన్న తపన గమనించిన భర్త తన చదువుకు ఆసరాగా ఉంటూ ప్రశస్త్ మరియు సాత్విక్ అనే తమ ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ.. ప్రొఫెసర్ ఆప్కా నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో కావ్య మధు పరిశోధన నల్లమల అటవీ లోని చెదపురుగులపై అటవీశాఖ అనుమతితో కొనసాగించింది. ఆమె సంచలనాత్మక పనితీరు భారత దేశంలో గతంలో నివేదించబడని సరికొత్త జాతుల ఆవిష్కరణకు దారితీసింది. 2018 నుండి 2025 వరకు కావ్య చేసిన నల్లమల్ల అడవుల్లో మొట్టమొదటి సారి తెలంగాణ మరియు భారతదేశం నుండి మొదటిసారిగా 6 కొత్త చెదపురుగుల జాతులను గుర్తించారు, వాటి వలన అడుగులకు ఎటువంటి ఉపయోగం ఉంటుంది అలాగే చెదపురుగుల యొక్క పతనిర్మాణ మరియు పైలో జెనెటికల్ విశ్లేషణతో సహవిస్తృతమైన పరిశోధనలు నిర్వహించారు. ఆమె అంకితభావం పట్టుదల ఆమెకు తగిన గుర్తింపును తెచ్చిపెట్టింది. కార్యసాధన ధ్యేయంగా పెట్టుకున్న ఆమె సంకల్పం అటు పిల్లల సంరక్షణ మరియు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే చదువుపై తనకున్న మమకారాన్ని నిరూపిస్తూ అందరూ ప్రొఫెసర్ల మద్దతుతో పార్టీ లెక్చరర్ గా పని చేస్తూ జీవితాన్ని



సమతుల్యం చేసుకుంటూ కావ్య మధు అనుకున్న విధంగా జంతు శాస్త్ర విభాగం నుండి పీహెచ్డీ డిగ్రీ ని అందుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. ఇలాంటి డాక్టర్ కావ్య మధు స్ఫూర్తిదాయకమైన విజయం.. విద్య పట్ల అభిరుచి ఉన్న ఎంతోమంది విద్యార్థుల పయనానికి ఓ ఉదాహరణ కావాలని అందరం కోరుకుందాం...